RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఎప్రియల్: 27 ఆదివారం సంపుటి: 29 సంచిక: 97



2లో

# ప్రజాసేవలో ప్రవీణ్...

## ఉచిత అంబులెన్స్ ను ప్రారంభించిన కందుల రామిరెడ్డి


# అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే ముత్తుమల



అగ్ని న్యూస్, గిద్దలూరు (ఏప్రిల్ 26): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు ముత్తుమల అశోక్ రెడ్డి, ఎంపీడీఓలు, ఆర్డబ్ల్యుఎస్ మరియు వ్యవసాయ అధికారులతో సమావేశమయ్యారు. వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో అకాల వర్షాలు,ఈదురు గాలుల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని,సబ్సిడీ పై అందించే వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాలు, సబ్సిడీ విత్తనాల పంపిణి వంటి అంశాల పై చర్చించారు. బీసీ, ఎస్సి కార్పొరేషన్ లోన్ల మంజూరులో నిర్ణిత సమయానికి టార్గెట్ ను చేరుకోవాలని, ఎస్సి కార్పొరేషన్ లోన్లు కేటాయించిన యూనిట్లు ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకొనేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వేసవి కాలం కావటంతో గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని,త్రాగునీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలం ఎంపీడీఓలు, ఆర్డబ్ల్యుఎస్ అధికారులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# కాటంరాజు ఆలయానికి హద్దురాళ్ళు, రోడ్లు వేయించండి

– సబ్ కలెక్టర్ కు కాటంరాజు దేవస్థాన కమిటీ వినతి



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 26):యాదవుల ఆరాధ్య దైవం కాటంరాజు దేవస్థానం లోకి చెందిన భూములను డ్రోన్ సర్వే చేయించి హద్దు రాళ్ళు వేయించాలని అలాగే ప్రస్తుతం ఉన్న రోడ్డు ముంపు పరిధిలో ఉన్నందున ప్రత్యామ్నాయ రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని దేవస్థాన కమిటీ సభ్యులు సబ్ కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా శనివారం సబ్ కలెక్టర్ 2లో

# పారదర్శకంగా... వేగంగా భవన నిర్మాణ అనుమతులు

– కమిషనర్ నారాయణరావు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్26): ప్రభుత్వం వారి ఆదేశాల ప్రకారం స్వీయ ధృవీకరణ పథకం 2025లో భాగంగా భవన నిర్మాణాలు చేపట్టే ప్రజలు స్వీయ ధృవీకరణ అంగీకార పత్రం సమర్పించి సులభతరంగా భవన నిర్మాణ అనుమతులు పొందుటకు వెసులుబాటు కల్పించి ఉన్నారని ఈ 2లో

# సబ్ జైల్ ను తనిఖీ చేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్



అగ్నిన్యూస్,గిద్దలూరు (ఏప్రిల్26): గిద్దలూరు సబ్ జైల్ ను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ.ఓంకార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీలను ఉంచే రూములను , అందులోని సదుపాయాలను పరిశీలించారు. సరుకుల నాణ్యతను పరిశీలించి,అందుచున్న సదుపాయాలను విచారణలో ఉన్న ఖైదీలతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. వారిపై ఉన్న కేసులవివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంతంగా న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ,వారి 2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth



# ప్రజాసేవలో ప్రవీణ్...

**మొదటి పేజీ తరువాయి**

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్26): శనివారం మార్కాపురం పట్టణం ఏఎంసీ డైరెక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉచిత అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతంలో పేద ప్రజలు ఎక్కువగా ఉన్నారనీ, గుంటూరు, ఒంగోలు, విజయవాడ, దూరప్రాంతాలకు వైద్యం కోసం వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉందని ఇలాంటి సమయంలో మన ఏఎంసీ డైరెక్టర్ ప్రవీణ్ ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మంచి శుభపరిణామమనిసూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు, అనిల్, ఓభిన బోయిన రామాంజనేయులు, కొత్త శ్రీనివాస్ రెడ్డి, రాజేష్, వెంకటేశ్వర్లు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాటంరాజు ఆలయానికి హద్దురాళ్ళు, రోడ్లు వేయించండి

**మొదటి పేజీ తరువాయి**

కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. దేవస్థానానికి చెందిన భూములను డ్రోన్ ద్వారా సర్వే చేయించి హద్దు రాళ్ళు, వేయించాలని, అలాగే పెద్దారవీడు మండలం బీ చర్లోపల్లి శివాలయం నుండి కలనూతల గ్రామం వరకు కొత్తగా రోడ్డు వేయవచ్చని దోర్నాల మండలం అగ్రహారం నుండి కలనూతల గ్రామం వరకు రోడ్డు వేయవచ్చని పై ప్రతిపాదనలను పరిశీలించి లక్షలాదిమంది భక్తులు దర్శించే వేణుతల కాటంరాజు గంగాభవాని స్వామి వారి దేవస్థానమునకు రోడ్డు వేయించాలని, దేవస్థానానికి సంబంధించిన సర్వేకు అయ్యే రుసుము దేవస్థానం కమిటీ వారు చెల్లించడం జరుగుతుందని వారు తెలిపారు.

## పారదర్శకంగా... వేగంగా భవన నిర్మాణ అనుమతులు

**మొదటి పేజీ తరువాయి**

సదుపాయాన్ని ప్రజలు, భవన నిర్మాణదారులు సద్వినియోగంచేసుకోవాలని కమిషనర్ నారాయణరావు కోరారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో ప్లానింగ్ సెక్రటరీలు, సిబ్బంగికి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం ద్వారా లైసెన్స్ పొందబడిన టెక్నికల్ పర్సన్ సర్వేయర్ ఇంజనీర్ల ద్వారా గ్రామ కంఠం అధికారిక లేఅవుట్లు సర్క్యులేషన్ ప్యాటర్న్ మొదలగు ప్రాంతాల్లో నివాసం కొరకు భవన నిర్మాణ అనుమతులు స్వీయ ధృవీకరణ పత్రం సమర్పించి సులభంగా వేగంగా అత్యంత పారదర్శకముగా పొందవచ్చని అని తెలియజేశారు. ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు(ఐ టి ఐ సివిల్, డిప్లమా సివిల్, బి టెక్ సివిల్) పురపాలక సంఘ కార్యాలయమునకు నేరుగా లేదా ఏవిఓబిఎస్ లేదా ఏపీ డి పి ఎం ఎస్ పోర్టల్ ద్వారా గాని లైసెన్స్ టెక్నికల్ పర్సన్ సర్వేయర్ ఇంజనీర్ల లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకొని లైసెన్స్ పొందవలసినదిగా తెలియజేశారు.

## సబ్ జైల్ ను తనిఖీ చేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్

**మొదటి పేజీ తరువాయి**

కేసును వాదించడానికి ఉచితంగా న్యాయవాదిని,న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పొందవచ్చునన్నారు. అందుకు అర్జి పెట్టుకోవాలన్నారు. వారికి అరెస్టు ,బెయిల్ ,ఉచిత న్యాయ సహాయం గురించి తెలియజేశారు. తప్పులు చేస్తే అవి నేరాలు అవుతాయని, ఆవేశంఅనర్థదాయకమని, తరువాత పశ్చాత్తాప పడితే ప్రయోజనం ఉండదన్నారు. చట్ట ప్రకారం శిక్షకు అర్హులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరిండెంట్ యు .లింగారెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ షేక్. ఫాజిల్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు , సబ్ జైలు సిబ్బంది విచారణలో ఉన్న ఖైదీలు పాల్గొన్నారు. కార్యనిర్వాహక చైర్మన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ వారి ఆదేశముల మేరకు మే నెల 10 వ తారీకున జరగవలసిన జాతీయ లోక్ అదాలత్ జులై నెల 5 వ తారీకుకు వాయిదా పడిందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ ఒక ప్రకటనలో తెలియజేసారు.

# గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించిన జాషువా దార కుమార్




అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్26): జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ ఇన్చార్జిగా పనిచేస్తున్న దార కుమార్ అలియాస్ జాషువా గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించారు. ప్రపంచ స్థాయిలో జరిగిన ప్రదర్శనలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ సంగీత కళాకారుల బృందం ఆధ్వర్యంలో కీబోర్డులో సరళి స్వరాలను 45 సెకండ్లలో స్వరపరిచి గంటలో 1046వీడియోలు గత సంవత్సరం డిసెంబర్ 1న అప్లోడ్ చేయడం ద్వారా ఈ ఘనత సాధించారు. కాగా, ఈనెల 25 న విజయవాడలో జరిగిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రతినిధుల సమక్షంలో పాస్టర్ దంగిడి అగస్టెన్ చేతుల మీదుగా మెడల్ గిన్నిస్ వరల్డ్ ధ్రువ పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పుర ప్రముఖులు క్రైస్తవ సంఘాలు, చర్చి సభ్యులు , మిత్రులు,కుటుంబ సభ్యులు పలువురు ప్రత్యేకంగా అభినందించారు.



# ఆధునిక వైవాహిక జీవితానికి అర్ధనారీశ్వర తత్వం ఆదర్శం

### – ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు

అగ్ని న్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 26): ఆధునిక వైవాహిక జీవితానికి పార్వతీ పరమేశ్వరుల అర్ధనారీశ్వర తత్వం ఆదర్శంగా నిలుస్తుందని ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. రెంటచింతల సీతామహాలక్ష్మి పేరుతో మార్కాపురంలోని మార్కండేయ స్వామి దేవస్థానంలో ఏర్పాటుచేసిన స్మారక ఉపన్యాసంలో పొన్నూరు వేంకట శ్రీనివాసులు అర్ధనారీశ్వర తత్వం – ఆధునిక వైవాహిక జీవితం అనే అంశంపై ప్రసంగించారు. సృష్టి ప్రారంభంలోనే పరమేశ్వరుడు పార్వతి దేవికి తన శరీరంలో అర్థం భాగాన్ని ఇచ్చి కలియుగంలో భార్యాభర్తల అనుబంధానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. కొత్తగా వివాహమైన నూతన దంపతులు అర్ధనారీశ్వర తత్వాన్ని అవగాహన చేసుకోవడం ద్వారా నిండు నూరేళ్లు భార్యాభర్తలు రెండు శరీరాలు ఒక ఆత్మగా గడపవచ్చని అన్నారు. అటువంటి కుటుంబాల వల్ల కుటుంబ శ్రేయసే కాకుండా, సమాజ శ్రేయస్సు, ప్రపంచ శ్రేయస్సు కూడా ముడిపడి ఉంటాయని అన్నారు. శివుడు అంటే శాంతి స్వరూపుడని, శివ ఆరాధన వల్ల సకల ఐశ్వర్యాలు,సంపదలు కలగటమే కాకుండా మోక్షాన్ని కూడా ఇచ్చే మహాదేవుడు పరమేశ్వరుడని తెలిపారు. ఉపన్యాసం అనంతరం కార్యక్రమ నిర్వాహకులు రెంటచింతల అంబయ్య శాస్త్రి, సీనియర్ అడ్వకేట్ పురాణం సుబ్రహ్మణ్యం, ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు కె. వి. రమణారెడ్డి, రఫీ, ఎం.వి. రమణ, తోట శ్రీనివాసరావు, ఐటిఐ కాలేజీ లెక్చరర్ డి. మధుసూదనరావు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పశువుల నీటి తొట్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడివో చక్రపాణి ప్రసాద్




అగ్నిన్యూస్,తర్లుపాడు(ఏప్రిల్26): మండలంలోని బుడ్డపల్లి గ్రామం లో గల జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన పశువులకు దాహాన్ని తీర్చేందుకు నిర్మించిన నీటి తోట్లను తర్లుపాడు ఎంపీడివో చక్రపాణి ప్రసాద్ పరిశీలించారు. అనంతరం కరువు పని జరిగే పని ప్రదేశానికి వెళ్లి మస్టర్ లను పరిశీలించారు. ఉపాధి కూలీలకు 307 రూపాయలు కూలీ డబ్బులు పడటానికి ఎంతమేరా గుంతలు తీయాలో కొలతలు చెప్పి అవగాహన కల్పించారు. అనంతరం మెడికల్ కిట్స్ ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఈ సి శుభద్ర దేవి, టీ ఏ మహేష్, టిడిపి నాయకులు నంద్యాల కాశయ్య ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## వై.యస్ షర్మిలారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మార్కాపురం,కనిగిరి నియోజకవర్గాల టిడిపి నాయకులు



అగ్నిన్యూస్,తర్లుపాడు(ఏప్రిల్26):మార్కాపురం నియోజకవర్గ పరిధిలో మార్కాపురం పట్టణం, తర్లుపాడు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ హుస్సేన్ సారధ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త షేక్ సైదా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.యస్. షర్మిల రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా షర్మిల రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా పూర్వ వైభవం తధ్యమని, 2029 నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు సాధ్యమేనని అందరూ కష్టపడి పనిచేయలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మార్కాపురం నియోజకవర్గం తర్లుపాడు మండలం నుండి షేక్ హుస్సేన్, షేక్ మహబూబ్ వలీ, షేక్ ఖాసిం పీరా, షేక్ రహీం, షేక్ అబ్దుల్, షేక్ ఖాసీం షేక్ షంషీర్, (మార్కాపురం) నెలపాటి పవన్ (పీసీ పల్లి) బాబురావు, తదితరులు షర్మిలమ్మ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి(సంస్థాగత) పాలపర్తి విజేష్ రాజ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పైనం మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దుశ్చర్యలను నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే ర్యాలీ




అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్26): భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా ఉన్న భారత దేశంలో విభిన్న కులాల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉగ్రవాదులు జమ్మూకాశ్మీర్లోని పహల్గమ్ లో పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడం అమానుషమని ఏపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపియూడబ్లూజే) జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ అన్నారు. జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ ఏపీడబ్ల్యుయుజే ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో శాంతి ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక శతాబ్దాలుగా భారత్ లో కులాలకు, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు స్నేహపూర్వకమైన వాతావరణంలో జీవిస్తున్నారని అన్నారు. ఇలాంటి దేశంలో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉగ్రవాదులు అమాయకులపై కాల్పులు జరిపి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పర్యాటక రంగానికి మారుపేరుగా ఉన్న జమ్మూ కాశ్మీర్ కు జాతీయంగా, అంతర్జాతీయంగా టూరిస్టులు లక్షల సంఖ్యలో వస్తుంటారని, దీనివలన ఆ రాష్ట్రానికి మంచి ఆదాయం రానుండడంతో అక్కడి ప్రజలు పర్యాటక రంగంపైనే ఆధారపడి అధిక సంఖ్యలో జీవనం కొనసాగిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఉగ్రవాదులు కాల్పులు జరిపినప్పటికీ ఆయా ప్రాంతాల్లో ఉన్న పర్యాటక గైడులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో బాధితులకు అండగా ఉండి వైద్య సహాయం అందించడమే కాకుండా, సురక్షితంగా వారి గమ్యస్థానాలకు వెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేశారని, ఈ సందర్భంగా పహల్గమ్ ముస్లిం ప్రజలను అభినందిస్తున్నామని ఆయన అన్నారు. కాల్పులు జరిపి అమాయక ప్రజల ప్రాణాలను తీయడం ద్వారా ఉగ్రవాదులు సంబరపడుతున్నారని,ఇది వారి మూర?త్వానికి నిదర్శనమని అన్నారు. గతంలో కూడా ఉగ్రవాదులు అనేక సందర్భాల్లో అమాయక ప్రజలను అత్యంత దారుణంగా హత్య చేయడం జరిగిందని గుర్తు చేశారు. మతసామరస్యానికి ప్రతీక అయిన భారత్ ను విడదీయడం ఎవరి తరం కాదని, కావున ఈ విషయాన్ని ఉగ్రవాదులు గుర్తుంచుకోవాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ హెచ్చరించారు. పహల్గమ్ సంఘటనకు పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఎపియుడబ్లూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మూల అల్లూరి రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పహల్గమ్ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయు మాజీ సభ్యులు జివిఎల్ నరసింహారావు, కెవి సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి మోహన్ రెడ్డిఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె బాజీవలి, యూనియన్ జిల్లా కోశాధికారి డి బాబి, జిల్లాకమిటీ సభ్యులు ఎస్ కె అన్ను, సుబ్రమణ్యం, యూనియన్ నాయకులు ఎస్ కె మహబూబ్ భాష,ఆది నారాయణ, సయ్యద్ షాకీర్ హుస్సేన్, మల్లికార్జున, నరేంద్ర, వి.రాజు, ఎస్ కె మస్తాన్ బాబు, ఎస్ కె కరీం, ఎస్ కె బషీర్, ఎస్ కె రఫీ, అర్ చెన్నయ్య, అన్వర్ భాష, వై సుబ్బారావు, శేఖర్, మల్లికార్జున రెడ్డి,యోగి, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి మృతులకు నివాళి




అగ్నిన్యూస్,కంభం(ఏప్రిల్26): కంభం పట్టణంలో జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాన్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన 28 మంది భారతీయులకు నివాళులు అర్పిస్తూ, కంభం గ్రామంలోని గచ్చు కాలవ నుండి కందులాపురం సెంటర్ వరకు అన్ని హిందూ సంఘాలు ర్యాలీలో పాల్గొని జయప్రదం చేసినారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy




## ప్రభుత్వ పాఠశాల ఆట స్థలం స్వాహా...!

### – ఆట స్థలం కాపాడాలని కోరుతున్నా పట్టించుకోని యంత్రాంగం

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్26): ఎక్కడైనా ప్రజల శ్రేయస్సు ముఖ్యం.. ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థుల క్రీడాలకు ప్రోత్సాహం అందించాలి. విద్యార్థినుల రక్షణ ముఖ్యం కానీ ప్రభుత్వ పాఠశాలల్లో ఆట స్థలాన్ని వసతి గృహానికి ఏర్పాటు చేసిన ఘనత ప్రపంచంలో ఎక్కడ ఉండదు.. ఎందుకంటే ఎక్కడైనా చిన్నారుల విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని ప్రతి ప్రభుత్వాలు ఉపన్యాసాలు చేస్తుంటాయి. కానీ రాష్ట్రంలో కాదు దేశంలో కాదు ప్రపంచంలో కూడా ఎక్కడా లేని విధంగా ఇప్పటికే నిర్వీర్యమైన ప్రభుత్వ ఆట స్థలంలో స్థానిక ప్రభుత్వం, అధికారులు పాఠశాల క్రీడా ప్రాంగణంలో విద్యార్థినుల రక్షణ పేరిట వసతి గృహ నిర్మాణం ఏర్పాటు కి చర్యలు చేపట్టారు... మరి ఎందుకు వారు ఇలా చేపడుతున్నారు ఎవరికీ అర్థం కాని విషయం. ఒకవైపు ప్రతి ఒక్కరూ ప్రాంగణంలో నిర్మాణాలు చేపట్ట వద్దంటూ నిరసనలు తెలియజేస్తున్న అధికారులు మాత్రం విద్యార్థినుల రక్షణ పేరిట ప్రభుత్వ పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్మాణాలు చేపట్టారు. అది కూడా సెలవు రోజుల్లో చేపట్టడం విశేషం. ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రమైన ప్రభుత్వ పాఠశాల క్రీడా ప్రాంగణ ఇప్పటికి కుదించిపోయింది. గతంలో క్రీడా ప్రాంగణంలో క్రీడా కేంద్రాన్ని గతంలో ఏర్పాటు చేసి ఉన్నారు. మండలంలో పలుచోట్ల ప్రభుత్వభూములు ఉన్న కూడా అధికారులు నాయకులు పంతాలకు పోతుంది ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో వసతి గృహ నిర్మాణానికి చర్యలు చేపట్టి ప్రభుత్వం పనితీరును విమర్శించేలా చర్యలు చేపట్టి ఉన్నారని ప్రతి ఒక్కరు అంటున్నారు. మండలలో వేలాది ప్రభుత్వ భూములు ఆక్రమితమై ఉన్నాయి. ప్రతి ప్రభుత్వ భూమి ఇతరులకు దారా దత్తం అయి ఉన్నాయి. వాటి విషయం మరిచిన అధికారులు మాత్రం క్రీడా ప్రాంగణాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అసలు క్రీడా ప్రాంగణంలో పాఠశాల ఆవరణలో వసతి గృహ నిర్మాణం ఎక్కడైనా ఎప్పుడైనా అధికారులు నాయకులు చేపట్టారా అంటూ క్రీడా ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు. అసలు ప్రభుత్వం కూడా ఇటువంటి అనాలోచిత చర్యలు చేపట్టడం ఎంతవరకు సమంజసం అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు వినతి పత్రాలు అందజేసిన జిల్లా అధికారుల సైతం స్పందించకపోవడం దారుణంగా ఉందంటూ మండల ప్రజానీకం తెలియజేస్తున్నారు కానీ ప్రభుత్వం చేపట్టిన ఇటువంటి కార్యక్రమాల వలన ప్రజలలో ప్రభుత్వంపై నాయకులపై ఇప్పటికైనా పునరాలోచించి విద్యార్థుల విషయమై తగిన చర్యలు చేపట్టాలని మండల ప్రజానీకం ముఖ్యంగా క్రీడ ప్రేమికులు విద్యార్థినీ విద్యార్థులు వేడుకుంటున్నారు.

## భారత్ మాతాకీ జై.. నినందించిన హిందూ సోదరులు...



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్26): పహల్గాం దాడికి నిరసనగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో దుశ్చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని కోరుతూ ర్యాలీ శాంతియుత నిరసన మానవహారం చేపట్టారు. పట్టణంలోని ప్రధాన రహదారిలో శనివారం సామరస్యంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎక్కడా లేనివిధంగా శాంతియుత వాతావరణం లో హిందూ ముస్లిం అనే తేడా లేకుండా దేశంలో సోదరుల వలె మెలుగుతూ భిన్నత్వంలో ఏకత్వానికి తేడా చూపిన ఘనత భారత దేశానికి మాత్రమే దక్కిందన్నారు. కానీఉగ్రవాద చర్యలకు పాల్పడుతూ దేశంలో ఉన్న హిందూ ముస్లిం సోదరుల మధ్య విద్వేషాలను రగిలించడానికి ఉగ్రవాదులు చర్యలు చేపట్టడానికి నిదర్శనమే పహల్కం దాడి అని వారు అన్నారు. శాంతియుత వాతావరణంలో ఉన్న జమ్మూ కాశ్మీర్లో పహాల్గాం పర్యాటక కేంద్రంలో విచక్షణ రహితంగా కాల్పులు జరగడమే కాక మరికొన్ని వార్తలు సైతం వినిపిస్తున్నాయని ఇటువంటి దారుణ కార్యక్రమాలు ఏనాడు చూడలేదని వారన్నారు. కాశ్మీర్ అనేది మన భారత్ లోనే అంతర్భాగమని కానీ ఉగ్రవాదులను ప్రోత్సహించిన ఘనత ఎవరిదో ప్రపంచానికి తెలుసు అన్నారు.శాంతియుత వాతావరణంలో నడుస్తున్న భారతదేశంలో కొందరు ఉగ్రవాదులు మతవిద్వేషాలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకోడానికి ప్రయత్నిస్తున్నారని దీనివలన ప్రాణాలు కోల్పోయేది కేవలం సామాన్యులు మాత్రమే అన్నారు. ఇటువంటి మత విద్వేష కార్యక్రమాలను చేపట్టడం వలన ఉగ్రవాదులను ప్రోత్సహిస్తే దేశానికి ఏమి కాదు అని కానీ ప్రజలలో భయాందోళనలో ఉంటాయని వారు తెలిపారు. ప్రస్తుతం దేశంలో కానీ ప్రపంచంలో కానీ పర్యాటక కేంద్రంగా జమ్మూ కాశ్మీర్ ఆహుతులకు ఆదర్శవంతంగా నిలిచిందని కేంద్రానికి పెద్ద సంఖ్యలో పలువురు హాజరవుతారని అక్కడే ఇటువంటి కార్యక్రమానికి మత చాంద్రసవాదులు దాడులు పాల్పడ్డారు అంటే భవిష్యత్తులో జరిగే విషయం తేటతెల్లమవు తుందన్నారు. అందుకే ప్రభుత్వాలు సైతం ఉగ్రవాదులపై కఠిన చర్యలు చేపట్టాలని దారుడులకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకోవాలని వారు కోరారు. అనంతరం దాడులలో మృతి చెందిన వారి కి శ్రద్ధాంజలి. ఘటించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మానవతా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వైద్యశాలకు వీల్ చైర్స్ బహుకరణ



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్26): మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మార్కాపురం వారి ఆధ్వర్యంలో జిల్లా వైద్యశాలలో అవసరమైన వీల్ చైర్స్ రెండింటిని కీ.శే. మాగులూరి రామ సుబ్బయ్య,ధ.ప.రంగమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు రామ కృష్ణయ్య & సన్స్ వారి ఆర్థిక సహకారంతో శనివారం హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. శ్రీనివాసరావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ కళాచంద్ర రావులకు బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ లు మాట్లాడుతూ.. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పట్టణంలో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను గురించి కొనియాడారు. అదేవిధంగా హాస్పిటల్ కు వీల్ చైర్స్ అందించిన దాతలు రామ కృష్ణయ్య అండ్ సన్స్ లను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు చలమయ్య,సెక్రెటరీ గుంటక చెన్నారెడ్డి, మానవతా సంస్థ బోర్డ్ డైరెక్టర్స్ ఆర్ కే జి నరసింహారావు,పి వి కృష్ణారావు,హాస్పిటల్ నర్సింగ్ స్టాఫ్ కృష్ణవేణి, తేజస్విని, మానవతా సంస్థ సభ్యులు డి. సత్యనారాయణ,బి. రాజేష్ లతో పాటుగా వైద్యాశాల సిబ్బంది పాల్గొన్నారు.


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)